

శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A. (Astrology) M.A. (Eng. Litt)



డా॥ పి. అరవింద్
M.A., (Astrology)



# 2016-2017 శ్రీ దుర్ముఖి నామ సంవత్సర మిధున రాశి రాశి ఫలితాలు



**ఆదాయం: 14 రాజపూజ్యం :07 వ్యయం :11 అవమానం :07**

మీ జన్మనక్షత్రం మృగశిర 3,4 పా॥ ఆరుద్ర 1,2,3,4 పా॥పునర్వసు 1,2,3 పా॥లలో ఒకటి అయిన మీది మిధునరాశి

మీ పేరులోని మొదటి అక్షరం “కా,కి,కూ,ఖం,జ్ఞ,చ్ఛా,కే,కో,హా” అను అక్షరములలో ఒకటి అయినచో మీది మిధునరాశి

మిధునరాశి వారికి గురువు సంవత్సర ఆరంభం నుండి 11-8-2016 వరకూ మంచి ఫలితములను ఇవ్వడు. 8 సం॥ల లోపు పిల్లలకు ఆరోగ్య గండములనూ, వృద్ధులకు తీవ్ర అనారోగ్యమును కలిగించువాడు అగును.

11-8-2016 తదుపరి చక్కటి సౌకర్యవంతమైన జీవమును కలిగించువాడు అగును. విద్యార్థులకు చక్కటి రాణింపు ఏర్పడును. నూతన వాహన కోరిక నెరవేరును. కుటుంబమునకు భూమి/గృహ వసతి ఏర్పడును.

సంవత్సర ప్రారంభం నుండి 26-1-2017 వరకూ శని మధ్య మధ్యన మంచి ఫలితములను, ధనలాభములను కలుగజేయుచూ చివరికి నష్టపరచును. 26-1-2017 తదుపరి కళత్ర జీవనంలో ఇబ్బందులు కలిగించును.

సంవత్సరమంతయూ రాహువు ఉద్యోగాభివృద్ధిని కలిగించువాడై ఉండును. సోదరుల వలన లాభములు ఏర్పరచును. కేతువు వలన ఈ సంవత్సరంలో పితృ సంబంధీకులకు మంచిదికాదు.

**దోషములు - శాంతులు :**

⇨ ఆరోగ్య సమస్యలతో బాధించబడుతున్న చిన్నపిల్లలకు వారి పేరుపై గురుగ్రహ జపములు ఒక పర్యాయం జరిపించవలెను.

**1. చైత్రమాసం : (8 ఏప్రియల్ 2016 నుండి 6 మే 2016 వరకూ)**

ఈ మాసంలో ఆలోచనలలో స్థిరత్వం లోపించును. కుటుంబ వాతావరణం అనుకూలంగా ఉండదు. చిన్న చిన్న విషయాలు కూడా పెద్ద తగవులను ఏర్పరచును. ఆదాయం తక్కువగా ఉండును. ఉద్యోగస్తులకు, వ్యాపార రంగంలోని వారికి ప్రోత్సాహపూరిత వాతావరణం ఉండదు. స్వఆరోగ్య విషయాలు, కుటుంబ అనారోగ్యత ఆందోళన కలిగించును.

ఈ మాసంలో మృగశిరా నక్షత్రీకులకు ఏప్రియల్ 9, 16, 28 మరియు మే 5 తేదీలు మంచివి కావు. ఆరుద్రా నక్షత్రీకులకు ఏప్రియల్ 14, 22, 25 మే 4 తేదీలు మంచివి కావు. పునర్వసు నక్షత్రీకులకు ఏప్రియల్ 13, 16, 24 తేదీలు మంచివి కావు.

**2. వైశాఖమాసం : (7 మే 2016 నుండి 5 జూన్ 2016 వరకూ)**

గడచిన మాసపు అననుకూల ఫలితముల నుండి ఉపసమనం లభించును. పై అధికారుల నుండి, సహోద్యోగుల నుండి గౌరవ మన్ననలు పొందెదరు. దూర ప్రాంత నివాస ప్రయత్నాలకు ఇది అనువైన కాలం. కుటుంబ వాతావరణంలో సమస్యలు చక్కబడును. ఆదాయం కూడా పెరుగును.

ఈ మాసంలో మృగశిరా నక్షత్రీకులకు మే 13, 23 మరియు జూన్ 1 తేదీలు మంచివి కావు. ఆరుద్రా నక్షత్రీకులకు మే 12, 20, 22 తేదీలు మంచివి కావు. పునర్వసు నక్షత్రీకులకు మే 11, 13, 21 తేదీలు మంచివికావు.


C Copy rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com

## 3. జ్యేష్ఠమాసం : (6 జూన్ 2016 నుండి 4 జూలై 2016 వరకూ)

ఈ మాసం మిశ్రమ ఫలితములను కలిగించును. దూర ప్రాంత ప్రయాణములు లాభించును. పితృ వర్గీయుల ఆరోగ్య సమస్యలు ఆందోళన కలిగించును. పుణ్య క్షేత్ర సందర్శన చేయుదురు. దైనందిన జీవనంలో శ్రమ అధికమగును. ధనాదాయం పెరుగును. నూతన ఆదాయ మార్గములు ఏర్పరచుకొందురు.

ఈ మాసంలో మృగశిరా నక్షత్రీకులకు జూన్ 11, 19, 22, 28 మరియు జూలై 3 తేదీలు మంచివి కావు. ఆరుద్రా నక్షత్రీకులకు జూన్ 8, 16, 18, 27 తేదీలు మంచివి కావు. పునర్వసు నక్షత్రీకులకు జూన్ 7, 9, 17 తేదీలు మంచివి కావు.

## 4. ఆషాఢమాసం : (5 జూలై 2016 నుండి 2 ఆగష్టు 2016 వరకూ)

ఈ మాసంలో చక్కటి అవకాశములు ఏర్పడినప్పటికీ ఉపయోగించు కొనలేని పరిస్థితి ఏర్పడును. మిత్రుల వలన నష్టము పొందు అవకాశం ఉన్నది. ఆదాయం సామాన్యంగానే ఉండును. ప్రయాణాలు వాయిదా వేయుదురు. మీరు ఇచ్చే సలహాలు ఇతరులకు మంచి చేయవు. అపవాదులను ఏర్పరచును. మాసాంతం లో ఒక అశుభవార్త వినవలసివచ్చును.

ఈ మాసంలో మృగశిరా నక్షత్రీకులకు జూలై 7, 9, 27 మరియు ఆగష్టు 2 తేదీలు మంచివి కావు. ఆరుద్రా నక్షత్రీకులకు జూలై 6, 13, 25 తేదీలు మంచివి కావు. పునర్వసు నక్షత్రీకులకు జూలై 5, 7, 14 మరియు ఆగష్టు 2 తేదీలు మంచివి కావు.

## 5. శ్రావణమాసం : (3 ఆగష్టు 2016 నుండి 1 సెప్టెంబరు 2016 వరకూ)

ఈ మాసం విద్యారంగంలోని వారికి చక్కటి మాసం. ఆశించిన విద్య నందు ప్రవేశం లభించును. ఉద్యోగ వ్యాపార జీవనంలోని వారికి ఆశాభంగము లు ఏర్పడును. స్థిరాస్థి వ్యవహారములకై బంధువర్గంలో చర్చలకు ఇది అనువైన కాలంకాదు. మాస ప్రారంభంలో చిన్న వాహన ప్రమాదం జరుగు సూచన. ఆదాయం సామాన్యంగానే ఉండును.

ఈ మాసంలో మృగశిరా నక్షత్రీకులకు ఆగష్టు 13, 15, 22, 24 తేదీలు మంచివి కావు. ఆరుద్రా నక్షత్రీకులకు ఆగష్టు 3, 10, 21, 30 తేదీలు మంచివి కావు. పునర్వసు నక్షత్రీకులకు ఆగష్టు 11, 28 తేదీలు మంచివికావు.

## 6. భాద్రపదమాసం : (2 సెప్టెంబరు 2016 నుండి 30 సెప్టెంబరు 2016 వరకూ)

ఎన్ని అవాంతరములు ఎదురైననూ ఈమాసంలో చక్కటి ఆత్మవిశ్వాంతో కార్యజయమును పొందెదురు. వ్యాపార రంగంలోని వారికి ఇది చక్కటికాలం. వ్యాపార అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన విషయాలకై సమయాన్ని అధికంగా వెచ్చిస్తారు. సంబంధ బాంధవ్యాలు మెరుగుపడును. ధనాదాయం బాగుండును.

ఈ మాసంలో మృగశిరా నక్షత్రీకులకు సెప్టెంబరు 2, 9, 11, 18 తేదీలు మంచివి కావు. ఆరుద్రా నక్షత్రీకులకు సెప్టెంబరు 6, 8, 17 తేదీలు మంచివి కావు. పునర్వసు నక్షత్రీకులకు సెప్టెంబరు 7, 27 తేదీలు మంచివి కావు.

## 7. ఆశ్వీయుజమాసం : (1 అక్టోబరు 2016 నుండి 30 అక్టోబరు 2016 వరకూ)

కుటుంబ బాధ్యతలు మిమ్మల్ని తీరికలేకుండా చేయును. బంధుమిత్రులు సహకారం లభించును. కుటుంబ వాతావరణం మీ అభిప్రాయమునకు అనుగుణంగా ఉండదు. భేదాభిప్రాయాలు ఏర్పడును. అసంబద్ధ ఆలోచనలు చేయకండి. ఆదాయంలో పెరుగుదల ఉ ఒడును. జీవిత భాగస్వామి తరపు బంధువర్గంతో విభేదాలు బాధించును.

ఈ మాసం మృగశిరా నక్షత్రీకులకు అక్టోబరు 7, 9, 24, 26 తేదీలు మంచివి కావు. ఆరుద్రా నక్షత్రీకులకు అక్టోబరు 3, 5, 15, 23 తేదీలు మంచివి కావు. పునర్వసు నక్షత్రీకులకు అక్టోబరు 4, 22, 27 తేదీలు మంచివి కావు.


C Copy rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com







**8. కార్తీకమాసం : (31 అక్టోబరు 2016 నుండి 29 నవంబరు 2016 వరకూ)**

ఈ మాసం అనుకూలమైన ఫలితాలను కలిగించును. ఉద్యోగ జీవనం లో మంచి మార్పు లభించును. వ్యాపార రంగంలోని వారికి కూడా చక్కటి అవకాశము లభించును. పైస్థాయి వ్యక్తుల పరిచయాల వలన మీ పనులు విజయవంతమగును. కుటుంబ అవసరాల కొరకు వ్యయం చేయుదురు చక్కటి కుటుంబ వాతావరణం, దూరమైన బంధువర్గం తిరిగి కలియుట వంటి ఫలితాలు ఏర్పడును.

ఈ మాసంలో మృగశిరా నక్షత్రీకులకు నవంబరు 5, 12, 20 తేదీలు మంచివి కావు. ఆరుద్రా నక్షత్రీకులకు నవంబరు 2, 11, 19 తేదీలు మంచివి కావు. పునర్వసు నక్షత్రీకులకు నవంబరు 18, 20, 29 తేదీలు మంచివికావు.

**9. మార్గశీర్షమాసం : (30 నవంబరు 2016 నుండి 29 డిశెంబరు 2016 వరకూ)**

ఈ మాసంలో అభద్రతా భావమునకు గురి అగు పరిస్థితులు ఏర్పడును. ప్రతీ కార్యము నందు అవరోధములు ఎదురగును. శ్రమకు తగిన గుర్తింపు లభించదు. అధిక ఒత్తిడి వలన ఆరోగ్య సమస్యలు ఏర్పడును. చాలా పరిస్థితులలో మౌనంగా ఉండుట మంచిది. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకొనుటకు ఇది మంచి కాలం కాదు.

ఈ మాసంలో మృగశిరా నక్షత్రీకులకు నవంబర్ 30, డిశెంబరు 2, 9, 11, 29 తేదీలు మంచివి కావు. ఆరుద్రా నక్షత్రీకులకు డిశెంబరు 8, 17, 24, 26 తేదీలు మంచివి కావు. పునర్వసు నక్షత్రీకులకు డిశెంబరు 16, 18, 25 తేదీలు మంచివి కావు.

**10. పుష్యమాసం : (30 డిశెంబరు 2016 నుండి 28 జనవరి 2017 వరకూ)**

మీ వాక్చాతుర్యంతో పనులు పూర్తి చేసుకొందురు. ప్రముఖ వ్యక్తులతో పరిచయాలు ఏర్పడును. తెలివైన సంపాదన మార్గం ఏర్పడును. వ్యక్తిగత జీవనం, వృత్తి జీవనం రెండింటిలోనూ మంచి ఫలితము పొందెదరు. కుటుంబ సభ్యుల కొరకు వ్యయం అధికంగా చేయవలసివచ్చును. ప్రయాణములు లాభించును. వంశపెద్దల ఆశీస్సులు లభించును.

ఈ మాసంలో మృగశిరా నక్షత్రీకులకు జనవరి 6,8,16,26 తేదీలు మంచివి కావు. ఆరుద్రా నక్షత్రీకులకు జనవరి 5, 13, 20 తేదీలు మంచివి కావు. పునర్వసు నక్షత్రీకులకు జనవరి 12, 14, 15 తేదీలు మంచివి కావు.

**11. మాఘమాసం : (29 జనవరి 2017 నుండి 26 ఫిబ్రవరి వరకూ)**

ఈ మాసం సౌకర్యవంతమైన జీవనాన్ని ఏర్పరచును. సమాజంలో లేదా మీ వంశంలో చక్కటి గుర్తింపు లభించును. కొత్త జీవన మార్గములు ఏర్పడును. పూర్వ మిత్రులుతో కలయిక ఆహ్లాదమును కలిగించును. మీ క్రింది స్థాయి వ్యక్తుల సహకారం పూర్తి స్థాయిలో లభించును. ఆదాయం పెరుగును. నిల్వ ధనం కలిగి ఉందురు.

ఈ మాసంలో మృగశిరా నక్షత్రీకులకు జనవరి 31, ఫిబ్రవరి 2, 11, 24 తేదీలు మంచివి కావు. ఆరుద్రా నక్షత్రీకులకు ఫిబ్రవరి 9, 17, 19 తేదీలు మంచివి కావు. పునర్వసు నక్షత్రీకులకు ఫిబ్రవరి 8, 10, 18 తేదీలు మంచివి కావు.

**12. ఫాల్గుణమాసం : (27 ఫిబ్రవరి నుండి 28 మార్చి 2017 వరకూ)**

అన్ని రకములుగా ఈ మాసం అత్యంత అనుకూలమైన కాలం. మీ ప్రయత్నములు అన్నియూ విజయవంతమగును. ఆదాయం పెరుగును. అవివాహితుల వివాహ ప్రయత్నాలు లభించును. నూతన సంబంధ బాంధవ్యాలకు ఇది అనువైన కాలం.

ఈ మాసంలో మృగశిరా నక్షత్రీకులకు మార్చి 3, 10, 12, 26 తేదీలు మంచివి కావు. ఆరుద్రా నక్షత్రీకులకు మార్చి 9, 16, 20 తేదీలు మంచివి కావు. పునర్వసు నక్షత్రీకులకు మార్చి 8, 10, 19 తేదీలు మంచివి కావు.

**శుభం**


C Copy rights reserved with www.oursubhakaryam.com



We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com